క్లుప్తంగా

రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేత



మచిలీపట్నంటౌన్: నగరంలోని 40వ డివిజన్‌లో జగనన్న లే అవుట్‌లలో స్థలాలు పొందిన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను మంగళవారం అందజేశారు. ఆ డివిజన్ సచివాలయ కన్వీనర్ తరకటూరి సీతారాముడు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. మహిళలు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.
కృత్తివెన్ను: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నిరుపేదల కోసం ఏర్పాటు చేసిన జగనన్న కాలనీల్లో లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. మంగళవారం పల్లెపాలెంలో సర్పంచ్ కొల్లాటి రాజు పట్టాలను అందజేశారు.

నాణ్యమైన ఆహారంతోనే ఆరోగ్యం

కృత్తివెన్ను: నాణ్యమైన ఆహారంతోనే ఆరోగ్యాన్ని పొందగలమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్యామలాగౌరి అన్నారు. మండలంలోని కృత్తివెన్ను పల్లెపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 23వ తేదీ వరకు పోషకాహారంపై పక్షోత్సవాలు జరగనున్నట్లు ఆమె వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

నేడు కౌన్సిల్ అత్యవసర సమావేశం

పెడన: పెడన పురపాలక సంఘ కౌన్సిల్ అత్యవసర సమావేశం ఈ నెల 13వ తేదీ ఉదయం 10.30 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం నాగకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చైర్‌పర్సన్ అధ్యక్షతన జరిగే సమావేశంలో అజెండాలోని పలు అత్యవసర అంశాలపై చర్చించి కౌన్సిల్ ఆమోదం పొందడానికి సమావేశం ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.

హైస్కూల్ విద్యార్థులకు సాఫ్ట్‌బాల్స్ వితరణ

నాగాయలంక: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నాగాయలంక సబ్‌బ్రాంచి ఆర్థిక సౌజన్యంతో స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ప్లస్ విద్యార్థులకు రూ.5 వేల విలువైన క్రీడా పరికరాలను వితరణ చేశారు మంగళవారం జరిగిన పాఠశాల అసెంబ్లీ సమావేశంలో వీటిని సొసైటీ చైర్మన్ భోగాది శివ విష్ణువర్ధన్, ఉపాధ్యక్షుడు మునగాల కుటుంబరావు చేతులమీదుగా హెచ్.ఎం కె.శాంతకుమారి, విద్యార్థులకు అందజేశారు. వీటిల్లో సాఫ్ట్‌బాల్స్, ఇతర క్రీడ ఉపకరణాలు, గ్లూకోజ్ ప్యాకెట్‌లు ఉన్నాయి. రెడ్‌క్రాస్ కార్యదర్శి లేబాక నాగేశ్వరరావు, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు గాజుల లక్ష్మీప్రసాద్, కోసూరు పూర్ణచంద్రరావు, అరవ సుజాత, పద్యాల రఘురామయ్యపాల్గొన్నారు.

ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలి

పెడన: ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలని ముడా వైస్ చైర్మన్, పెడన నియోజకవర్గ ఎన్నికల అధికారి(ఈఆర్వో) వెంకటరమణ అన్నారు. మంగళవారం సాయంత్రం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీంలతో మచిలీపట్నంలోని ముడా కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో పెడన టీపీవో ఏసుబాబు, పలు మండలాల సిబ్బంది పాల్గొన్నారు.

పాత బకాయి చెల్లింపు

చల్లపల్లి: చల్లపల్లి గ్రామ పంచాయతీకి డ్రైనేజీ శాఖ అధికారులు పాత బకాయి చెల్లించారు. స్థానిక గ్రామ పంచాయతీకి చెల్లించాల్సిన డ్రైనేజీ శాఖ కార్యాలయ ఇంటి పన్ను బకాయి రూ.99,524ను అధికారులు మంగళవారం చెల్లించారు. డ్రైనేజీ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆర్.విజయలక్ష్మి సహకారంతో సబ్ డివిజన్ డీఈఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు, ఏఈ .చిరంజీవి చొరవ తీసుకుని ఉన్నతాధికారుల దృష్టికి పాత బకాయి సమస్య తీసుకెళ్లగా డ్రైనేజీ శాఖ వారు రూ.99,524లను గ్రామ పంచాయతీకి చెల్లించారు. అధికారులకు సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, పంచాయతీ ఈఓ పేర్ని మాధవేంద్రరావు ధన్యవాదాలు తెలిపారు.

ఆక్వా సాగుపై అవగాహన

కోడూరు: ఆక్వా సాగులో అనుసరించాల్సిన పద్ధతులపై అవనిగడ్డ, మొవ్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించారు. నాక్సా–ఎంపెడా సంస్థల ఆధ్వర్యంలో నరసింహపురంలోని రొయ్యల చెరువుల వద్ద సదస్సు నిర్వహించారు. రొయ్యల సాగులో అధిక దిగుబడులు సాధించేందుకు అనుసరించాల్సిన మేలైన పద్ధతులపై 'మై భారత్' రిజనల్ కో–ఆర్డినేటర్ చంద్రశేఖర్ విద్యార్థులకు వివరించారు. ఏడీ మహంతి, ఎస్‌సీఓ కిరణ్‌కుమార్, ఫీల్డ్ మేనేజర్ రవికుమార్, కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

స్వచ్ఛ చల్లపల్లికి విరాళం

చల్లపల్లి: చల్లపల్లి గ్రామంలో మన కోసం మనం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమానికి మంగళవారం పలువురు దాతలు విరాళాలు అందించారు. స్థానిక పద్మావతి హాస్పిటల్‌లో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ డీఆర్కే ప్రసాదుకు పాగోలుకు చెందిన విశ్రాంత బిల్ కలెక్టర్ కంఠంనేని రామబ్రహ్మం రూ.55 వేల విరాళం, యద్ల వెంకట శ్రీకాంత్ రూ.10వేలు విరాళం అందజేశారు.

పేదల అభ్యున్నతికి సీఎం జగన్ కృషి



బంటుమిల్లి లక్ష్మీపురం సెంటర్లో చలివేంద్రం ప్రారంభిస్తున్న ఉప్పాల రాము



ఘంటసాలలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్

- వాడవాడలా ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం
- వేడుకల్లో కేక్ కటింగ్, జెండా ఆవిష్కరణలు



బందరులో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ షేక్ అచ్చేబా

అవనిగడ్డ: వైఎస్సార్ సీపీ జెండా పేదల భవిష్యత్‌ని మార్చిందని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింహాద్రి పార్టీ జెండాని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే సింహాద్రి ఏపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు, వైఎస్సార్ సీపీ యువనేత సింహాద్రి వికాస్‌తో కలసి కేక్ కోసి నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ వైఎస్సార్ ఆశయసాధనకు, పేదల అభ్యున్నతికి జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ సీపీని స్థాపించారని చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేదలకు మేలు జరుగుతోందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ యువజన విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి గాజుల జయగోపాల్, ఎస్సీసెల్ నాయకులు పృథ్వీరాజ్, రమేష్, చిట్టూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.
నాగాయలంక: నాగాయలంక సాయిబాబా గుడి సెంటర్‌లో జరిగిన వేడుకల్లో తొలుత రాజశేఖర రెడ్డి విగ్రహం వద్ద నేతలు నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మద్ది వెంకట నారాయణ(చిన్నారి), జెడ్పీటీసీ సభ్యుడు మోకా బుచ్చిబాబు, డీసీ మాజీ చైర్మన్ బీసాబత్తుని ప్రసాద్, రేపల్లె రామ్మోహన్‌రావు, ఆకుతోట సుధీర్, చిట్టా బాలపాపారావు, చిట్టా బాలమురళి, రేమాల నాగరాజు, తానంకి వేణుబాబు, మద్ది కొండలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
మచిలీపట్నం టౌన్: నగరంలోని అన్ని డివిజన్లలో వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు, నాయకులు పార్టీ జెండాలను ఎగురవేశారు. పలుచోట్ల కేక్‌లు కట్ చేశారు.
బంటుమిల్లి: స్థానిక బంటుమిల్లి–1 సచివాలయం వద్ద పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉప్పాల రాము పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు మిఠాయిలు పంచారు. అనంతరం స్థానిక లక్ష్మీపురం సెంటర్లో తన తండ్రి ఉప్పాల రాంప్రసాదు ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రాము ప్రారంభించి దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టీసీ కృష్ణ రీజియన్ చైర్మన్ పి. మహేష్, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ టి. శ్రీనివాసరావు, ఎంపీపీ వి. చినబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ పి. బాబూరావు, మండల పార్టీ అధ్యక్షుడు ఎస్. మహేష్ పాల్గొన్నారు.
గూడూరు: వైఎస్సార్ సీపీ స్థానిక అధ్యక్షుడు పర్ణం మహాలక్ష్మయ్య నాయుడు ఆధ్వర్యంలో గూడూరులోని పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పార్టీ జెండాను ఉప్పాల రాము ఆవిష్కరించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు వేముల సురేష్ రంగబాబు, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ మోటేపల్లి రత్నారావు, వైస్ ఎంపీపీ నేతల కుటుంబరావు, పార్టీ నాయకులు గొరిపర్తి రవికుమార్, గుడివాడ సుబ్రహ్మణ్యేశ్వరరావు పాల్గొన్నారు.
మోపిదేవి: మోపిదేవి ప్రధాన సెంటర్‌లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు, గ్రామ సర్పంచ్‌లు నందిగం మేరీరాణి, తుమ్మా సోములమ్మ, మండల పార్టీ కన్వీనర్ గరికిపాటి వెంకటేశ్వరావు, ఎస్సీ సెల్ కన్వీనర్ చోడాబత్తిన పూర్ణచంద్రరావు, లింగం జగదీష్‌కుమార్, కామిశెట్టి వెంకట సురేష్‌బాబు, పుప్పాల సతీష్‌బాబు, మండల సచివాలయ కన్వీనర్ కోసూరు శివనాగమల్లేశ్వరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు
కృత్తివెన్ను: పేదల అభివృద్ధికి కృషి చేస్తున్న వైఎస్సార్ సీపీని మళ్లీ గెలిపిద్దామని పెడన ఇన్‌చార్జ్ ఉప్పాల రాము అన్నారు. మంగళవారం మండలంలోని గాంధీనగరం, లక్ష్మీపురంలో జరిగిన వేడుకల్లో కేక్ కోశారు. కార్యక్రమాల్లో ఆర్టీసీ కృష్ణా జోనల్ చైర్మన్ పిన్నెంటి మహేష్, జెడ్పీటీసీ రత్నకుమారి, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి గంగాధర్, పార్టీ మండల కన్వీనర్ వైదాని వెంకట్రాజు, మండల మహిళా కనీనర్ జన్యావుల ఝాన్సీ, ఎస్సీసెల్ మండల కన్వీనర్ పాలపర్తి జాన్‌రత్నం, దేవస్థాన చైర్మన్ పట్టపు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతోనే మమేకం

పెడన: పద్నాలుగు సంవత్సరాలు చరిత్ర కలిగిన వైఎస్సార్ సీపీ పేదలతో మమేకమై, వారి ఆర్థికాభివృద్ధికి పాటుపడిందని, ఆ పార్టీ పెడన నియోజకవర్గ ఇన్‌చార్జి ఉప్పాల రాము అన్నారు. వైఎస్సార్ సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెడనలోని పెడన నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మంగళవారం వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ చేశారు. బంటుమిల్లి రోడ్డు సెంటరులో భారీ కేకను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల పార్టీ కన్వీనర్లు బండారు మల్లికార్జునరావు, కొండవీటి నాగబాబు, మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎండీ ఖాజా, మాజీ ఫ్లోర్ లీడర్ కటకం ప్రసాద్, ఫ్లోర్ లీడర్ బళ్ల గంగయ్య, రాజులపాటి అచ్యుతరావు, పాల్గొన్నారు.

కార్యకర్తలే వైఎస్సార్ సీపీ బలం

ఘంటసాల: వైఎస్సార్ సీపీకి కార్యకర్తలే బలం, స్టార్ క్యాంపెయినర్లని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. ఘంటసాల ప్రధాన సెంటర్లో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం ప్రధాన రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల రైతువిభాగం రీజినల్ కో ఆర్డినేటర్ కడవకొల్లు నరసింహారావు, ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, జెడ్పీటీసీ తుమ్మల మురళీకృష్ణ, యువనేత సింహాద్రి వికాస్, మాడెం నాగరాజు, దివి ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్వరరావు, అవనిగడ్డ జెడ్పీటీసీ లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

పేదల మనసు గెలుచుకున్న జగనన్న



ఘంటసాలలో చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు

మోపిదేవి: పేదల మనసును సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గెలుచుకున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు చెప్పారు. మోపిదేవి జెడ్పీ పాఠశాల ఆవరణలో మంగళవారం వైఎస్సార్ చేయూత 4వ విడత చెక్కును డ్వాక్రా మహిళలకు అందజేశారు. వెలుగు ఏరియా కో–ఆర్డినేటర్ రవి బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రమేష్‌బాబు, ఎంపీ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడారు. మండలంలో 4వ విడత 2,222 మంది అక్కా చెల్లెమ్మలకు రూ. 4,16,62,500 చెక్కును అందించారు. నవరత్నాలు... పేదలందరికీ ఇళ్లులో భాగంగా ఇంటి పట్టాలు అందజేశారు. కృష్ణా, గుంటూరు జిల్లాల రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు, ఎమ్మెల్యే తనయుడు సింహాద్రి వికాస్‌బాబు, ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరావు, మండల పార్టీ కన్వీనర్ గరికిపాటి వెంకటేశ్వరావు, సర్పంచ్‌లు మేరీ రాణి, తుమ్మా సోములమ్మ, సింహాద్రి రాం చరణ్, ఎంపీటీసీ శివనాగరాజు పాల్గొన్నారు.
చల్లపల్లి: స్థానిక సీఆర్ వికాస కేంద్రంలో డీఆర్‌డీఏ – వైఎస్సార్ క్రాంతి పథం చల్లపల్లి మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ చేయూత నాలుగో విడత లబ్ధి పంపిణీ సభ జరిగింది. అవనిగడ్డ ఎమ్మెల్యే రమేష్‌బాబు 3,757 మంది లబ్ధిదారులకు రూ.7,04,43,750 లబ్ధి చెక్కును అందజేశారు. మండల పార్టీ అధ్యక్షులు శీరం వెంకట సత్యనారాయణ (నానీ), మండల మహిళా కన్వీనర్ బొందలపాటి లక్ష్మి, సర్పంచ్‌లు వల్లూరు ఉమా, మాతంగి రమ్య, ఏపీ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ షేక్ దిల్‌షాద్ నజరానా, ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ డైరెక్టర్ ఝాన్సీలక్ష్మి పాల్గొన్నారు.
ఘంటసాల: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం చేయూత చెక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ సీఎంగా జగనన్నను, ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు. మండలంలోని 3,160 మందికి రూ.5,92,50,000 చెక్కును డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు ఎమ్మెల్యే అందించారు. మండలంలోని 20 గ్రామాలకు చెందిన 1007 మందికి రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే రమేష్ బాబు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు కుంపటి నాగేంద్రబాబు, మాడెం నాగరాజు, దివి ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్వరరావు, అవనిగడ్డ జెడ్పీటీసీ లక్ష్మీ నారాయణ, సర్పంచ్‌లు రాచూరి ప్రసాద్ బాబు, డోకిపర్తి శాంత కుమారి, కొణతం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు బహుళ ప్రయోజన సౌకర్య గోదాములు

ఘంటసాల: ప్రకృతి విపత్తులు, ఇతర సమయాల్లో రైతులు తమ పంటలు, ఇతర అవసరాలకు ఉపయోగించుకోవడానికి నిర్మించిన బహుళ ప్రయోజన సౌకర్య గోదాములను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. ఘంటసాల గ్రామంలోని శ్రీ జలధీశ్వర ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నం .హెచ్.4147 ఆధ్వర్యాన నాబార్డు వారి ఆర్థిక సహకారంతో ఘంటసాల, దేవరకోట గ్రామాల్లో రూ.80 లక్షలతో నిర్మించిన బహుళ ప్రయోజన సౌకర్య గోదాములను ఎమ్మెల్యే రమేష్‌బాబు, ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల రైతువిభాగం రీజినల్ కోఆర్డినేటర్ కడవకొల్లు నరసింహారావు, సింహాద్రి వికాస్, ఏఎంసీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, ఎంపీపీ వేమూరి రజనీ కుమారి, జెడ్పీటీసీ తుమ్మల మురళీకృష్ణ, ఎంపీటీసీలు దిరిశం వెంకటలక్ష్మి, కొప్పుల రాములమ్మ, సర్పంచ్ మద్దాల వెంకటేశ్వరరావులతో కలసి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో సచివాలయాల మండల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, పీఏసీఎస్ సీఈఓ కొణతం రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ నేతలు చిట్టూరి రమేష్, దోనె వెంకటేశ్వరరావు, వేమూరి రాజేంద్ర, జానకి రామయ్య, మద్దాల వెంకటేశ్వరరావు, తాతినేని కృష్ణారావు, పరుచూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఫీజుల వివరాలు ప్రదర్శించడానికి చర్యలు

చిలకలపూడి(మచిలీపట్నం): ప్రైవేటు పాఠశాలల్లో తరగతుల వారీగా ఫీజుల వివరాలను నోటీస్‌బోర్డులో ప్రదర్శించడానికి చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శేకుబోయిన సుబ్రహ్మణ్యం కోరారు. డీఈవో తాహెరాసుల్తానాకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల విషయంలో విద్యార్థుల పట్ల ప్రవర్తిస్తున్న వైఖరి సరికాదన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దీనిపై డీఈవో స్పందిస్తూ పాఠశాలలకు సర్క్యులర్ జారీ చేస్తామని హామీ ఇచ్చారు.

ఈవీఎంల భద్రతకు చర్యలు తీసుకోండి

కోనేరుసెంటర్: రాబోయే ఎన్నికల సందర్భంగా ఈవీఎంల భద్రతకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాజాబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, మచిలీపట్నం రిటర్నింగ్ అధికారి వాణితో కలిసి మంగళవారం బందరు నియోజకవర్గంలో ఈవీఎంలు భద్రపరిచేందుకు గుర్తించిన మచిలీపట్నం మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూములు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాన్ని పరిశీలించారు. జిల్లా అడిషనల్ ఎస్పీ ఎస్వీడీ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.
అవనిగడ్డ: ప్రభుత్వ డిగ్రీకళాశాలలోని ఈవీఎంలను భద్రపరిచే గదులను కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి పరిశీలించారు.

పన్ను చెల్లింపుదారులకు ఊరట

మచిలీపట్నంటౌన్: నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తి, ఖాళీస్థలాల పన్ను బకాయిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వడ్డీ రాయితీకి మంచి స్పందన వస్తోంది. ఈ నెల 1వ తేదీ నుంచి మంగళవారం వరకూ 1127 మంది పన్ను చెల్లింపుదారులు రూ. 35 లక్షల మేర వారి బకాయిలను చెల్లించి వడ్డీని పూర్తిగా మాఫీ పొందారు. పాత, ప్రస్తుత ఆస్తి, ఖాళీ స్థలాల పన్నును చెల్లిస్తే ఈ బకాయిపై ఉన్న వడ్డీని 100 శాతం మాఫీ చేస్తూ ఫిబ్రవరి 29వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ నెల 31వ తేదీ లోగా పన్నులన్నీ చెల్లిస్తే వడ్డీ మాఫీ వర్తిస్తుంది. ఇప్పటికే ఆస్తి పన్నులు చెల్లించిన వారు ఎంత చెల్లించారో వడ్డీ లెక్క కట్టి వచ్చే ఏడాది ఆస్తి పన్నులో తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో 48,377 అసెస్‌మెంట్లు ఉండగా పాత, కొత్త బకాయిలు మొత్తం రూ. 8.56 కోట్ల మేర ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి 272 ఎసెస్‌మెంట్ల నుంచి రూ. 8 కోట్లు, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి 84 ఎసెస్‌మెంట్ల నుంచి రూ. 59.74 లక్షలు, 3,098 ఖాళీ స్థలాల నుంచి రూ. 3.17 లక్షలు బకాయిలు వసూలు కావాల్సి ఉంది.

సంక్షిప్త వార్తలు

దివ్యశ్రీ మృతికి కారకులను అరెస్ట్ చేయండి

అవనిగడ్డ: బొబ్బర్లంక వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బొడ్డు దివ్యశ్రీ(8) మరణానికి కారకుడైన ట్రక్కు డ్రైవర్‌ని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ బంధువులు మంగళవారం స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాల వద్ద ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న చల్లపల్లి సీఐ నాగప్రసాద్ ఘటనా స్థలికి చేరుకుని న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. మత్స్యకార సంఘం నాయకులు సైకం రాజశేఖర్, ఏపీ ఫిషర్ మెన్ జేఏసీ చైర్మన్ ఎ.శ్రీనివాస్, ఒడుగు శ్రీకాంత్, నాగిడి సాంబశివరావు, కోలా బాలాజీ, కన్నా రాజేష్‌తో పాటు చిన్నారి బంధులువు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఫుడ్ ఫెస్టివల్

నాగాయలంక: ఆహా ఏమి రుచి అంటూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో చిన్నారులు 85 రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించిన ఫుడ్‌ఫెస్టివల్ ఆకట్టుకుంది. మంగళవారం స్కాలర్స్ ఇంగ్లిష్ మీడియం హైస్కూలు(ఒడిస్సా) ఆధ్వర్యంలోని కిడ్స్ ప్యారడైజ్ పాఠశాల చిన్నారులు తమ మాతృమూర్తుల పర్యవేక్షణలో నిర్వహించిన ఫుడ్‌ఫెస్టివల్ ఓహో అనిపించింది. దీన్ని స్వచ్ఛ నాగాయలంక సొసైటీ ప్రతినిధులు సింహాద్రి కృష్ణప్రసాద్, బాసు లంకబాబు ప్రారంభించారు. కరస్పాండెంట్ సునీల్ కుమార్ పట్నాయక్, హెచ్‌ఎం భోగాది లత, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

సెయింట్‌ఆన్స్ స్కూల్లో మహిళా దినోత్సవం



అవనిగడ్డ: స్థానిక సెయింట్ ఆన్స్ స్కూల్‌లో ఆదర్శ మహిళా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ సిస్టర్ అమల పుష్పం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో మరియాదేవి, రచయిత్రి సింహాద్రి పద్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం పలువురు ప్రముఖ మహిళలను సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ మోనీ, ఆదర్శ మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

దుర్గా, పార్వతీ సమేత నాగేశ్వరస్వామి పవళింపుసేవ

పెదకళ్లేపల్లి(మోపిదేవి): దక్షిణకాశిగా పేరుగాంచిన పెదకళ్లేపల్లిలోని శ్రీ దుర్గా, పార్వతీ సమేత నాగేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. రాత్రి స్వామివారికి పుష్పశయాలంకృత పవళింపు సేవ భక్తిభావంతో ఘనంగా నిర్వహించారు. ఏసీ ఎస్ఎస్ చక్రధరరావు తదితరులు పాల్గొన్నారు.

బందరులో వైఎస్సార్ సీపీ నేతల సందడి

- వైఎస్సార్ సీపీ మచిలీపట్నం పార్లమెంట్ సమన్వయకర్త సింహాద్రికి స్వాగతం పలుకుతూ ర్యాలీ
- పాల్గొన్న ఎమ్మెల్యేలు పేర్ని నాని, కైలే అనిల్, బందరు ఇన్‌చార్జి పేర్ని కిట్టు



విజయగణపతి ఆలయంలో పూజలు చేస్తున్న చంద్రశేఖర్, కిట్టు తదితరులు

మచిలీపట్నంటౌన్: వైఎస్సార్ సీపీ మచిలీపట్నం పార్లమెంట్ సమన్వయకర్తగా నియమించిన తర్వాత తొలిసారిగా మచిలీపట్నానికి విచ్చేసిన డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్‌కు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు సందడి చేశాయి. నగర ప్రారంభంలో స్థానిక మూడు స్తంభాల సెంటరుకు వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ఆ సెంటరులో ఉన్న శ్రీ విజయగణపతి ఆలయం, గంగానమ్మ గుడికి వెళ్లి పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి కోనేరుసెంటర్ వైపు కార్యకర్తలు, నాయకులు వేలాది ద్విచక్రవాహనాలతో, నడుస్తూ ముందుకు సాగారు. డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్, పేర్ని కిట్టు, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్‌లు ప్రచార రథంపై నుంచి ప్రజలకు అభివాదం చేశారు. ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) ప్రచార రథం ముందు కార్యకర్తలతో నడుస్తూ జై జైగన్ అంటూ నినదిస్తూ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఫ్యాన్ గుర్తుకే మన ఓట్లు వేయాలని కార్యకర్తలతో నినాదాలు చేయించారు. పుట్లమ్మచెరువు సెంటరులో మాజీ కౌన్సిలర్ చిటికిన నాగేశ్వరరావు, 42వ డివిజన్ ఇన్‌చార్జ్ చీలి చక్రపాణి, రేవతిసెంటరులో వైఎస్సార్ సీపీ యువజన విభాగం నాయకుడు షేక్ ఇర్ఫాన్, జెడ్పీ సెంటరులో మాజీ కౌన్సిలర్ శీలం బాబ్జి క్రేన్ల సాయంతో డాక్టర్ చంద్రశేఖర్, పేర్ని కిట్టులకు గజమాల వేశారు. లక్ష్మీటాకీసు సెంటరులో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి డాక్టర్ చంద్రశేఖర్, పేర్ని కిట్టు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, డెప్యూటీ మేయర్లు విజయలక్ష్మి,భారతి, మాజీ మేయర్ వెంకటేశ్వరమ్మ, మునిసిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్ దాదా తదితరులు ప్రచారరథంపై ఉన్నారు.

అవనిగడ్డలో..

అవనిగడ్డ: డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు మంగళవారం అవనిగడ్డలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక లంకమ్మ ఆలయంలో కుమారుడు రామ్‌చరణ్‌తో కలసి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. తన స్వగ్రామమైన బందలాయిచెరువులో పూజలు నిర్వహించారు. సీతాయిలంక వద్ద బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి, స్థానిక వంతెన సెంటర్‌లో వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి చంద్రశేఖరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ దిడ్ల కిరణ్, అయ్యప్ప, మురళి తదితరులు పాల్గొన్నారు.
మోపిదేవి: మోపిదేవిలోని శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని వైఎస్సార్ సీపీ మచిలీపట్నం పార్లమెంటరీ సమన్వయకర్త డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు, స్థానిక ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబుతో కలసి మంగళవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. తొలుత మోపిదేవిలో చంద్రశేఖర్‌కు ఘన స్వాగతం పలికారు. ఏఎంసీ చైర్మన్ వీర వెంకటేశ్వరావు, అవనిగడ్డ మండల అధ్యక్షురాలు సుమతి, మండల పార్టీ కన్వీనర్ వెంకటేశ్వరావు, చైతన్య బాబు, పీఏసీఎస్ చైర్‌పర్సన్స్ రావి రాంప్రసాద్, ఆది రాంబాబు, వెంకట రమణ, జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

నీతి, నిజాయతీతో పని చేస్తా



మాట్లాడుతున్న డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ చిత్రంలో ఎమ్మెల్యే పేర్ని నాని, పేర్ని కిట్టు తదితరులు

మచిలీపట్నంటౌన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోరిన మీదట రాజకీయాల్లోకి వచ్చానని నీతి, నిజాయతీతో పనిచేస్తానని వైఎస్సార్ సీపీ మచిలీపట్నం పార్లమెంట్ సమన్వయకర్త డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ చెప్పారు. నగరంలోని జిల్లా కోర్టు సమీపంలో రూ. 2.50 కోట్ల శాప్ నిధులతో నిర్మించిన ఇండోర్ స్టేడియాన్ని డాక్టర్ చంద్రశేఖర్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పేర్ని కృష్ణమూర్తి (కిట్టు), మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ తో కలిసి ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) మంగళవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో చంద్రశేఖర్ మాట్లాడుతూ తాను మచిలీపట్నంలోనే జన్మించానని తన తండ్రి సింహాద్రి సత్యనారాయణ న్యాయవాది కావటంతో అవనిగడ్డ కోర్టు ఏర్పాటుతో అక్కడకు వెళ్లామన్నారు. అవనిగడ్డలో చదివినా, మచిలీపట్నం ఆంధ్రజాతీయ కళాశాలలో పై చదువులు చదివానన్నారు. కళాశాలలో పూరిపాకల్లో చదివానన్నారు. ఇంత పెద్ద ఎత్తున ఇండోర్ స్టేడియం నిర్మించడం ఎంతో ఘనంగా భావిస్తున్నానన్నారు. ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)ను గెలిపిస్తే నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎల్లవేళలా అందుబాటులో ఉండి పని చేస్తామన్నారు. మచిలీపట్నంకు మెడికల్ కళాశాల మంజూరు చేయాలని ఎమ్మెల్యే పేర్ని నాని సీఎం జగన్‌ను కోరారని ఆ తర్వాత నేను కూడా జగన్‌మోహన్‌రెడ్డిని కోరానని దీంతో మా ఇద్దరి మాట కాదనకుండా కళాశాలను మంజూరు చేశారన్నారు. ఎమ్మెల్యే పేర్ని నాని మాట్లాడుతూ.. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర తనకు సంబంధం లేని అభివృద్ధి పనులు కూడా ఫొటోలతో తానే చేసినట్లుగా బ్యానర్లు వేయించి ప్రచారం చేసుకోవటం హాస్యాస్పదంగా ఉందన్నారు. పేర్ని కిట్టు మాట్లాడుతూ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి స్నేహితుడు కావటంతో ఇండోర్ స్టేడియంకు నిధులు అడిగానని, ఈ ప్రాంత క్రీడాకారుల అవసరాన్ని గ్రహించిన ఆయన దీన్ని మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, మునిసిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్‌దాదా, మార్కెట్ యార్డు చైర్మన్ గాడెల్లి డేవిడ్‌శామ్యూల్, మాజీ చైర్మన్ షేక్ అచ్చెబా, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వరరావు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు కె.హరికృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు లంకే వెంకటేశ్వరరావు, బందెల థామస్‌నోబుల్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమానికి పెద్ద పీట



జామియా మసీదు అభివృద్ధికి నిధులు మంజూరు పత్రాన్ని కమిటీ వారికి అందజేస్తున్న రాము

పెడన: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పెద్ద పీట వేశారని వైఎస్సార్ సీపీ పెడన ఇన్‌చార్జి ఉప్పాల రాము అన్నారు. పట్టణంలోని జామియా మసీదు ప్రాంగణంలోని కబరస్థాన్ ప్రహరీ నిర్మాణానికి ఉప్పాల రాము.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో మాట్లాడి రూ.20 లక్షల నిధులను మంజూరు చేయించారు. ఈ సందర్భంగా నిధుల మంజూరు ఉత్తర్వులను జామియా మసీదు కమిటీ సభ్యులకు ఉప్పాల రాము మంగళవారం రాత్రి మసీదు వద్ద అందజేశారు. అనంతరం రాము వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం నాయకులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో పెడన మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ ఖాజా, మాజీ ఫ్లోర్‌లీడర్ ప్రసాద్, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు అయూబ్‌ఖాన్, మునిసిపల్ కౌన్సిలర్ బాబులాల్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రహమాన్ బేగ్, మసీదు కమిటీ అధ్యక్షులు అబ్దుల్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

సమష్టిగా పని చేద్దాం

కృత్తివెన్ను: సార్వత్రిక ఎన్నికల్లో సమష్టిగా పని చేసి వైఎస్సార్ సీపీని గెలిపించుకుందామని ఆ పార్టీ పెడన ఇన్‌చార్జ్ ఉప్పాల రాము అన్నారు. మంగళవారం లక్ష్మీపురం ఇరిగేషన్ బంగళా వద్ద పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పార్టీ గెలుపు కోసం పనిచేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటేయించాలని, రాష్ట్రాభివృద్ధికి, పేదల అభ్యున్నతికి చేయాల్సిన కృషిని ప్రజలకు వివరించాలన్నారు. ఆర్టీసీ కృష్ణా జోనల్ చైర్మన్ మహేష్, జెడ్పీటీసీ రత్నకుమారి, ఏఎంసీ చైర్మన్ గంగాధర్, పార్టీ మండల కన్వీనర్ వెంకట్రాజు, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ భూపతి రాజు, మహిళా కన్వీనర్ ఝాన్సీ, ఎస్సీ సెల్ కన్వీనర్ జాన్‌రత్నం, దేవస్థాన చైర్మన్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

[illegible]